క్లుప్తంగా

కాలినడకన శబరియాత్ర



చుక్కా రామారావును సత్కరిస్తున్న దీక్ష ప్రచార సమితి సభ్యులు

కోదాడఅర్బన్ : సమాజం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ అయ్యప్పస్వామి దర్శనానికి పాదయాత్రగా వెళ్లడం అభినందనీయమని అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు అర్వపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం కోదాడ ప్రాంతానికి చెందిన చుక్కా రామారావు 32 రోజుల పాటు సుమారు 1300 కిలోమీటర్లు పాదయాత్ర చేసి అయ్యప్పస్వామిని దర్శించుకుని వారి నివాసానికి తిరిగి చేరుకున్న సందర్భంగా ఆయనను దీక్ష ప్రచార సమితి సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చుక్కా రామారావు మాట్లాడుతూ స్వామి కరుణ కటాక్షంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజర్ జగనీ ప్రసాద్, యశ్వంత్, జితేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును ప్రతిబింబిస్తూ..



వెగ్గలం నరేష్‌చారి



నరేష్‌చారి ఆవిష్కరించిన వేలుకు సిరాచుక్క, స్వస్తిక్

కోదాడఅర్బన్ : కోదాడకు చెందిన సూక్ష్మ కళాకారుడు వెగ్గలం నరేష్‌చారి చాక్‌పీస్‌పై 'వేలుకు సిరాచుక్క, స్వస్తిక్' గుర్తును ఆవిష్కరించారు. ఓటు హక్కుపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు తాను చాక్‌పీస్‌పై వేలుకు సిరా చుక్క, స్వస్తిక్ గుర్తును ఆవిష్కరించినట్లు బుధవారం ఆయన తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ గెలవాలని గణపతి హోమం



గణపతి హోమం నిర్వహిస్తున్న సామల సిద్ధార్థరెడ్డి- మాధవి దంపతులు

హుజూర్‌నగర్ : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు హుజూర్‌నగర్‌లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడలో పద్మావతి భారీ మెజార్టీతో గెలుపొందాలని కోరుతూ హుజూర్‌నగర్ పట్టణంలోని విఘ్నేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు సామల సిద్ధార్థరెడ్డి, మాధవి దంపతులు గణపతి హోమం నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో నాయకులు సాముల శివారెడ్డి, లక్ష్మీపార్వతి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి నిరుద్యోగుల మద్దతు



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న నాయకులు

అర్వపల్లి : నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైనందున ఈ ఎన్నికల్లో నిరుద్యోగ జేఏసీ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తుందని నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ నోముల వంశీయాదవ్ అన్నారు. బుధవారం పర్సాయపల్లిలో నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో నిరుద్యోగ చైతన్యయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మర్రిపల్లి సురేష్, సోమశేఖర్, బింగి శ్రీకాంత్, కరుణాకర్, శేఖర్‌రెడ్డి, వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లు పూర్తి



కోదాడ : ఎన్నికల సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు బయలుదేరుతున్న సిబ్బంది



హుజూర్‌నగర్ : ఎన్నికల సిబ్బందికి సూచనలిస్తున్న ఆర్‌ఓ జగదీశ్వర్‌రెడ్డి



హుజూర్‌నగర్ : ఎన్నికల విధులను పర్యవేక్షిస్తున్న అదనపు కలెక్టర్ ప్రియాంక

కోదాడ : అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు కోదాడ అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్యనారాయణ బుధవారం తెలిపారు. కోదాడ నియోజకవర్గంలోని ఆరు మండలాలతో పాటు కోదాడ మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 296 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్కో పోలీస్ స్టేషన్‌కు ఒక ఈవీఎం, మూడు బ్యాలెట్ యూనిట్లు, ఒక వీవీ ప్యాట్ చొప్పున పంపిణీ చేసినట్లు చెప్పారు. వీటితో పాటు అదనంగా 74 ఈవీఎంలను అందుబాటులో ఉంచామన్నారు. ఎన్నికల సామగ్రి మొత్తాన్ని బాలాజీనగర్ వద్ద ఉన్న ఎఫ్‌సీఐ గోదాముల వద్ద నుంచి పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు మొత్తం 1186 మంది సిబ్బందిని, అదనంగా మరో 200 మందిని రిజర్వులో ఉంచినట్లు వివరించారు. నియోజకవర్గాన్ని మొత్తం 25 రూట్లుగా విభజించి ఒక్కో రూట్‌కు ఒక సెక్టార్ ఆఫీసర్ చొప్పున మొత్తం 25 మంది సెక్టార్ ఆఫీసర్‌లను నియమించినట్లు తెలిపారు. అదనంగా మరో ముగ్గురిని కూడా అందుబాటులో ఉంచామన్నారు.

2,41,554 మంది ఓటర్లు

కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా 2,41,554 మంది ఓటర్లు గురువారం తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 1,18,039 మంది పురుషులు, 1,23,500 మంది మహిళలు, 15 మంది ట్రాన్స్‌జెండర్స్ తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద సాయుధ బలగాలను కూడా నియమించామని, ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని రిటర్నింగ్ అధికారి తెలిపారు.

పోలీస్ సిబ్బందికి ఎస్పీ దిశానిర్దేశం

నియోజకవర్గంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే బుధవారం కోదాడలో దిశా నిర్దేశం చేశారు. దాదాపు 1400 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో 85 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలున్నాయని, వాటి వద్ద అదనపు సిబ్బందిని నియమించినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల సిబ్బందికి, ఎన్నికల సామగ్రికి భద్రత కల్పించడంతో పాటు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలింగ్ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఉదయం 5- 30 గంటలకు మాక్ పోలింగ్ జరుగుతుందని, 7 గంటలకు రెగ్యులర్ పోలింగ్ జరుగుతుందని, సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగుస్తుందని, అక్కడి నుంచి ఈవీఎంలు స్ట్రాంగ్ రూంలకు తరలించే వరకు పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఎన్నికల విధుల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించినా కఠిన చర్యలు ఉంటాయని ఆయన సిబ్బందిని హెచ్చరించారు.

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో..

హుజూర్‌నగర్ : నియోజకవర్గంలో గురువారం జరిగే అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్‌డీఓ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన హుజూర్‌నగర్‌లో విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలతో పాటు ఏడు మండలాల పరిధిలో మొత్తం 2,47,592 మంది ఓటరు ఉండగా వారిలో పురుషులు 1,20,684 మంది, స్త్రీలు 1,26,890 మంది, ఇతరులు 18 మంది ఉన్నట్లు చెప్పారు. వారు ఓటు హక్కును వినియోగించుకునేందుకు నియోజకవర్గంలో మొత్తం 308 పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్కో పోలీస్ స్టేషన్‌కు ఒక ఈవీఎం, మూడు బ్యాలెట్ యూనిట్లు, ఒక వీవీ ప్యాట్ చొప్పున పంపిణీ చేసినట్లు ఆయన చెప్పారు. వాటిలో 770 బీయూ యూనిట్లు, 385 సీయూ యూనిట్లు, 431 వీవీ ప్యాట్‌లు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రం నుంచి ఎన్నికల సామగ్రిని ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పంపిణీ చేశామని వివరించారు.

29 రూట్లుగా విభజించి..

ఎన్నికల నిర్వహణకు మొత్తం 1,476 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తారని, వారిలో పీఓలు 369 మంది, ఏపీఓలు 369 మంది, ఓపీఓలు 738 మంది ఉన్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గాన్ని మొత్తం 29 రూట్లుగా విభజించి ఒక్కో రూట్‌కు ఒక సెక్టార్ ఒక ఆఫీసర్ చొప్పున మొత్తం 29 మంది సెక్టార్ ఆఫీసర్‌లను నియమించి, మరో ఇద్దరిని రిజర్వ్‌లో ఉంచినట్లు ఆయన వివరించారు. గురువారం ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఆయన తెలిపారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద సాయుధ బలగాలను కూడా నియమించామని, ఓటర్లు స్వతంత్రంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని ఆయన తెలిపారు.

నడిగూడెంలో ఏర్పాట్లు పూర్తి

నడిగూడెం : మండలంలోని 15 గ్రామ పంచాయతీలు, రెండు ఆవాస గ్రామాల్లోని 29 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల ఓటింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ హేమామాలిని బుధవారం విలేకరులకు తెలిపారు. మండల వ్యాప్తంగా మొత్తం 23,989 మంది ఓటర్లు ఉండగా, పురుషులు 11,898 మంది, మహిళలు 12,090 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.

144 సెక్షన్ అమలు

నేరేడుచర్ల : అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు నేరేడుచర్ల పట్టణం, మండలంలోని 24 కేంద్రాల్లో 43 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. ఈ బూత్‌లలో శాంతిభద్రతల పర్యవేక్షణకు ఒక సీఐ, ఇద్దరు ఎస్‌ఐలు, 8 మంది ఏఎస్‌ఐలు, 21 మంది పోలీసులు, 35 మంది హోంగార్డులను నియమించారు. మేడారం, కల్లూరు, పెంచికల్‌దిన్న, దిర్శించర్ల గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించారు. కాగా, ఆయా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ప్రత్యేక బలగాలను నియమించినట్లు ఎస్‌ఐ పరమేష్ తెలిపారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ఐదుగురికి మించి ఎక్కడ గుమికూడిన చర్యలు ఉంటాయన్నారు.

అల్లర్లు జరగకుండా బందోబస్తు

నడిగూడెం : మండల వ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఎస్‌ఐ పి.ఏడుకొండలు బుధవారం విలేకరులకు తెలిపారు. సమస్యాత్మక గ్రామాల్లో ఎలాంటి అల్లర్లు జరగకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర బలగాలతో పాటు, దాదాపు 100 మంది పోలీసు బందోబస్తు నడుమ ఎన్నికలను నిర్వహించనున్నట్లు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

ఓటర్లకు ఇబ్బందులు లేకుండా చర్యలు

పాలకవీడు : పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఏఆర్‌ఓ తహసీల్దార్ శ్రీదేవి బుధవారం తెలిపారు. మండలంలో మొత్తం 20745 మంది ఓటర్లు కాగా పురుషులు 10077, మహిళలు 10668 మంది గురువారం తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు పేర్కొన్నారు. మండలంలో మొత్తం 27 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతీ పోలింగ్ కేంద్రానికి వంద మీటర్ల దూరం వరకు 144 సెక్షన అమలులో ఉండనున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద ఐటీబీటీ, సీఏఎస్‌టీ కేంద్ర, స్పెషల్ ఫోర్స్ బలగాలు లోకల్ పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలి



చిలుకూరులోని పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఎన్నికల సిబ్బంది

చిలుకూరు : అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు మండల వ్యాపంగా 38 పోలింగ్ కేంద్రాలకు గాను 38 మంది ప్రిసైడింగ్ అధికారులు, 38 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, ఒక్కొక్క బూత్‌లో ఇద్దరు చొప్పున సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, తహసీల్దార్ సరిత తెలిపారు. మండల వ్యాప్తంగా 31,955 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లుగా తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్‌ఐ చల్లా శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సమస్యాత్మక గ్రామాల్లో పారామిలటరీ దళాలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



కోదాడలో ఎన్నికల సామగ్రిని తనిఖీ చేసుకుంటున్న సిబ్బంది



నేరేడుచర్ల : పోలింగ్ సామగ్రితో కేంద్రానికి తరలివస్తున్న పోలింగ్ సిబ్బంది



హుజూర్‌నగర్‌లో పోలింగ్ బూత్‌లకు తరలించేందుకు సిద్ధంగా ఉంచిన ఈవీఎంలు



హుజూర్‌నగర్‌లో ఎన్నికల విధుల్లో ఉన్న ఐటీబీపీ సిబ్బంది



హుజూర్‌నగర్‌లో ఎన్నికల విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది



పాలకవీడులోని పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఎన్నికల అధికారులు, సిబ్బంది

అభివృద్ధి చేసే అభ్యర్థులకే మా ఓటు

● నూతన ఓటర్ల మనోగతం

ఓటు హక్కు బ్రహ్మాస్త్రం లాంటిది



ఓటు హక్కు అనేది ప్రజల చేతిలో ఉన్న బ్రహ్మాస్త్రం లాంటిది. మొదటిసారి ఈ బ్రహ్మాస్త్రం ఉపయోగించుకోవడం గర్వంగా, సంతోషంగా ఉంది. ప్రతి ఒక్కరూ అభివృద్ధి సాధించే దిశగా ఓటు అనే అస్త్రాన్ని వినియోగించుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలి.

– పి.ఫణికుమార్, హుజూర్‌నగర్

ఉద్యోగ అవకాశాలు కల్పించే వ్యక్తికే ప్రాధాన్యం



యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే వ్యక్తికే ఓటు వేస్తాను. ప్రస్తుత జనాభాలో యువత అధికంగా ఉన్నారు. ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా యువత తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి.

– సోమగాని వైష్ణవి, చిలుకూరు

పేదలకు అండగా ఉండే నాయకుడికే ఓటు వేస్తాను



పేదలకు అండగా ఉండే నాయకుడికి ఓటు వేస్తాను. దేశం బాగు పడాలి అంటే మంచి నాయకుడిని ఎన్నుకోవాలి. ఓటు హక్కు అనేది రాజ్యంగం కల్పించిన హక్కు. ఓటు హక్కును ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలి. పేదలకు సంక్షేమ పథకాలు కల్పించే వారికి ఓటు వేయాలి. అప్పుడే సమాజం మంచిగా ఉంటుంది.

– అనంతారపు కీర్తన, చిలుకూరు

తొలిసారి ఓటు వేయబోతున్నా



ఈ ఎన్నికల్లో నేను తొలిసారి ఓటు వేయబోతున్నాను. దీనికోసం హైదారాబాద్ నుంచి వచ్చాను. చాలా ఆతృతగా ఉంది. ఓటుహక్కు వినియోగించుకునే విధానం ఇప్పటికే తెలుసుకున్నాను. ప్రజాస్వామ్య ప్రక్రియలో పాలు పంచుకోవడం ఆనందంగా ఉంది. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నా సొంత నిర్ణయంతో ఓటు హక్కును వినయోగించుకుంటాను.

– మహాలక్ష్మి, ఇంజనీరింగ్ విద్యార్థిని, కోదాడ

ఓటు వేయడానికి వరంగల్ నుంచి వచ్చాను



ఇటీవలే నేను ఓటరుగా నమోదు చేసుకున్నాను. ప్రస్తుతం వరంగల్‌లో చదువుకుంటున్న నేను ఓటు వేసేందుకు కోదాడకు వచ్చాను. తొలిసారి ఓటు హక్కును వినయోగించుకోవడం సంతోషాన్ని కలిగిస్తుంది. ఇక నుంచి ప్రతి ఎన్నికల్లో నా ఓటు హక్కును సక్రమంగా సద్వినియోగం చేసుకుంటాను.

– సాయిసుష్మ, ఎంసీఏ విద్యార్థిని, కోదాడ

ఆనందంగా ఉంది



నాది మునగాల మండల కేంద్రం. ప్రస్తుతం ఎంబీబీఎస్ మూడవ సంవత్సరం విద్యనభ్యసిస్తున్నాను. నాకు మూడు నెలల క్రితం నూతన ఓటు వచ్చింది. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోబోతున్నందుకు చాలా ఆనందంగా ఉంది. విద్య, వైద్యం అభివృద్ధి కోసం కృషిచేసే అభ్యర్థికి మాత్రమే నేను ఓటు వేస్తాను.

– గాయం శ్రీలేఖారెడ్డి, మునగాల

నిరుద్యోగ సమస్య పరిష్కరించే వారికే నా ఓటు



నేను ప్రస్తుతం బీటెక్ సెకండ్ ఇయర్ చదువుతున్నాను. నాకు ఈ సంవత్సరం నూతనంగా ఓటు వచ్చింది. ప్రస్తుత ఎన్నికల్లో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషిచేసే అభ్యర్థికి ఓటు వేస్తాను. తొలిసారి ఓటు వేయబోతున్నందుకు ఆనందంగా ఉంది.

– పనస నరేందర్, ముకుందాపురం, మునగాల మండలం

అభివృద్ధి చేసే వ్యక్తిని ఎన్నుకుంటాం



రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును తొలిసారి ఉపయోగించుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. ఓటు ఉన్న ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలి. అన్ని విధాలుగా ఆలోచించి నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేవారిని ఎన్నుకోవాలి. అప్పుడే ప్రజాస్వామ్యం ఫరిడవిల్లుతుంది

– కె.భాను, హుజూర్‌నగర్

భద్రత కల్పించడం పోలీసుల విధి

● ఎస్పీ రాహుల్‌హెగ్డే



మాట్లాడుతున్న ఎస్పీ రాహుల్ హెగ్డే

హుజూర్‌నగర్ : ఎన్నికల సామగ్రికి, సిబ్బందికి, ఓటర్లకు భద్రత కల్పించడం పోలీసుల విధి అని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించారు. ఎన్నికల విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందికి పోలింగ్ బూత్ వద్ద నిర్వహించాల్సిన విధులపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు ఓటర్లతో మర్యాదగా ప్రవర్తించాలని, సెల్ ఫోన్ పోలింగ్ బూత్‌లోకి అనుమతించవద్దని చెప్పారు. పోలింగ్ బూత్‌కు 100 మీటర్ల లోపు ఎలాంటి వారిని అనుమతించవద్దని, బారికెడ్స్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ బూత్ అధికారి అనుమతి లేకుండా బూత్‌లోకి వెళ్లవద్దని, పోలింగ్ సెంటర్ వద్ద ఏదైనా సమస్య వస్తే రూట్ అధికారులకు, స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. రూట్ మొబైల్స్ సిబ్బంది, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది విధులు చాలా ముఖ్యమైన వన్నారు. పోలింగ్ సామగ్రిని తరలించడం, స్ట్రాంగ్ రూంలకు చేరవేయడం అత్యంత ముఖ్యమైన ప్రక్రియ అని ఆయన పేర్కొన్నారు. సమస్యలు సృష్టించే వారిని స్టేషన్‌కు తరలించాలని, ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని తెలిపారు. ఆయన వెంట అదనపు ఎస్పీ ఎం.నాగేశ్వరరావు, పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో సాయుధ పోలీస్ బలగాలు



అర్వపల్లిలో పోలీసుల కవాతు

అర్వపల్లి : అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా జాజిరెడ్డిగూడెం మండలంలో ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. మండల వ్యాప్తంగా 32 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయితే తిమ్మాపురం, కొమ్మాల, కుంచమర్తిలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించి ఆయా గ్రామాల్లో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు. అన్ని కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు కాగా సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేకంగా పోలింగ్ బూత్‌ల నందు సీసీ కెమెరాలను బిగించారు. ఏపీ, తమిళనాడుకు చెందిన 60 మంది పోలీస్ సిబ్బందిని కేంద్రాల్లో బందోబస్తుకు నియమించారు. హైదరాబాద్‌కు చెందిన విజిలెన్స్ సీఐ వెంకన్న, స్థానిక ఎస్‌ఐ బి.అంజిరెడ్డిలు ఎన్నికలను పర్యవేక్షిస్తున్నారు. కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జక్కర్తి శ్రీనివాసులు తెలిపారు.

12 గుర్తింపు కార్డుల్లో ఏదైనా చూపించవచ్చు

త్రిపురారం: ఓటరు ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒక దానిని పోలింగ్ బూత్‌లో ఎన్నికల అధికారులకు చూపించి ఓటు వేయవచ్చు. అవి: 1. ఓటరు గుర్తింపు కార్డు, 2. పాన్‌కార్డు, 3. ఆధార్ కార్డు, 4. డ్రైవింగ్ లైసెన్స్, 5. పబ్లిక్ సెక్టార్ పరిశ్రమలు జారీ చేసిన ఫొటో గుర్తింపు కార్డు, 6. పింఛన్ పత్రాలు, 7. ఫొటోతో కూడిన బ్యాంక్, పోస్టాఫీస్ ఖాతా పాస్‌బుక్, 8. జాతీయ ఉపాధి హామీ కార్డు, 9. ఆరోగ్య బీమా కేంద్ర కార్మిక సంఘం జారీ చేసిన ఫొటో గుర్తింపు కార్డు, 10. పాస్‌పోర్టు, 11. ఎమ్మెల్యే, ఎంపీలు సంతకం చేసిన ఫొటో గుర్తింపు కార్డు, 12. ఎన్‌పీఆర్ కింద ఆర్‌జీఐ జారీ చేసిన ఫొటో స్మార్ట్ కార్డు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం



దాతలను సత్కరిస్తున్న అయ్యప్పస్వామి ఆలయ కమిటీ సభ్యులు

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం సుమారు 500 మంది మాలధారులకు అన్నదానం నిర్వహించినట్లు ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రేపాల ప్రసాదరావు, చల్లా రామ్మూర్తి తెలిపారు. అన్నదానాన్ని కోదాడ పట్టణానికి చెందిన బాతం నారాయణ, యశోదమ్మ, వెంకటేశ్వరావు, రాజేశ్వరి, వికాస్, శ్రీనివాసరావు, రమాదేవి, శ్రీహర్ష, ప్రత్యూషల దాతృత్వంతో నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా పట్టణానికి చెందిన చిట్లా బత్తిని వెంకటరమణయ్య, సుధారాణి, శ్రీనివాస్, సుష్మ, ఆదిలక్ష్మి కూడా సహకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గురుస్వామి గురునాథం, మాలధారులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల కుటుంబానికి ఆర్థికసాయం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన 2004-2005 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థి పేరెల్లి గోవర్ధన్ తండ్రి పేరెల్లి నందయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆ బ్యాచ్ విద్యార్థులు గోవర్ధన్‌కు బుధవారం రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. తమతోటి స్నేహితులకు ఎలాంటి ఆపద వచ్చినా ఆదుకుంటామని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సూరారపు శ్రీను, ఎం. శ్రీను, కుంట్ల శ్రీను, బూర్గుల భాగ్యమ్మ, ఉషశ్రీ, సరిత, శైలజ, రాజేష్, సుధాకర్, లింగయ్య, రవి, బూర్గుల రాంబాబు, వై. వీరస్వామి, బి. నాగేంద్రబాబు, కె. నాగరాజు, డి. సందీప్, భాగ్యమ్మ, పి. సందీప్, కౌసర్‌బేగం, అలివేలు, విష్ణు, నాగరాజు, రమేష్, శ్రీను, ప్రవీణ్, నర్సయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ల సంఘం అధ్యక్షుడిగా స్వామిదాసు యాదవ్

మద్దిరాల : మండల పరిధిలోని కుక్కడం గ్రామానికి చెందిన స్వామిదాసు యాదవ్ పాస్టర్ల సంఘం మద్దిరాల మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. బుధవారం మండల కేంద్రంలో మండల పాస్టర్లు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా స్వామిదాసు యాదవ్ స్థానికంగా మాట్లాడారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పాస్టర్ల సమస్యలపై శక్తివంచన లేకుండా పని చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాసుదేవ్, కిరణ్, దానియేల్, జోషి, సామేల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో బీజేపీ, బీఆర్ఎస్ నుంచి పలువురు నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సర్పంచ్ నెమురుగొమ్ముల శాతవాహనరావు, గ్రామ అధ్యక్షుడు ఎల్లంల నాగయ్య వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీలో చేరిన వారిలో మహేందర్, వెంకటయ్య, సోమయ్య, రాములు, నరేష్, వెంకన్న, మధు, అయోధ్య, ఉప్పలయ్య, నర్సయ్య, వీరసోములు తదితరులు ఉన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

త్రిపురారం : ఎన్నికలు ముగిసే చివరి క్షణం వరకు గ్రామాల్లో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీర్‌రెడ్డి కార్యకర్తలకు సూచించారు. బుధవారం మండలంలోని పెద్ద దేవులపల్లిలోని దివంగత నేత రాంమూర్తి యాదవ్ నివాసంలో కాంగ్రెస్ కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అంబటి రాము, జిల్లా నాయకులు యాదవ్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు సోమయ్య, మండల ఉపాధ్యక్షుడు కృష్ణ, ఉపేందర్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





మీ బిడ్డగా వస్తున్న ఆశీర్వదించండి

యువతకు ఉద్యోగాలు రావాలంటే.. జనసేన రావాలి..

SR. NO.	NAME OF CANDIDATE SYMBOL	
1.		←
1.		←
3.		←
4.		←
5.		←
6.		←
7.		←
8.	మేకల సతీష్ రెడ్డి Mekala Satheesh Reddy	←
9.		←
10.		←
11.		←
12.		←
13.		←
14.	NOTA	←



కోదాడ నియోజకవర్గంలోని యువత కోసం
మొదటి సంవత్సరంలోనే పదివేల ఉద్యోగాల కల్పన
లేనిపక్షంలో ౩౬౫వ రోజు నాడు రాజీనామా...

- ఐటిహబ్ మరియు స్కిల్ డెవలప్‌మెట్ సెంటర్ ఏర్పాటుచేస్తాము
- ఫార్మాసూటికల్ రీసెర్చ్ మరియు డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుచేస్తాము
- ఇంటర్మీడియట్ ఆపైన కోర్సులకు చదివే విద్యార్థులకు ఉచితంగా ల్యాప్‌టాప్
- ఎగ్జామ్స్ టైంలో మూడు నెలల డేటా ఫ్రీ 100 GB
- నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలలో అధునాతన టాయిలెట్స్ నిర్మాణం.

జనసేన, భారతీయ జనతా పార్టీల ఉమ్మడి
కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి

మేకల సతీష్ రెడ్డి గారి



గాజు గ్లాస్ గుర్తుకే

మీ అమూల్యమైన ఓటు వేసి
గెలిపించగలరని ప్రార్థన